# తొలివార్త
సమగ్ర సమాచార పత్రిక



**రిపోర్టర్లు కావలెను...**

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

9010880040



PUBLISHED FROM: RANGAREDDY | సంపుటి : 01 | సంచిక : 54 | గురువారం 03 - 04 - 2025 | ఎడిటర్ : లింగాల నరేందర్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-


## ప్రజలకు రేవంత్
# సర్కార్ గుడ్ న్యూస్

- ఎల్ఆర్ఎస్ ఫీజు గడవును మరోమారు పోడిగింపు
- ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ
- రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం
- మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులు తిరస్కరణ



ఆర్థిక సంవత్సరం ప్రారంభం వేళ.. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు గడవును మరోమారు పోడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ మాసాంతం వరకు ఈ గడువును.. అది కూడా 25 శాతం రాయితీతో ఫీజు చెల్లించవచ్చని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. - వివరాలు 2 లో

# కేసీఆర్ సన్నాహక సమావేశం..!



- 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం
- నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచన
- లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక

భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, - వివరాలు 2 లో

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు




- మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు
- నాగబాబు శాసనమండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు
- ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు

# భారత్-పాక్ సరిహద్దు వద్ద మరోసారి అలజడి





- పాక్ ఆర్మీ చొరబాటు , భారత్ సైనికుల స్ట్రాంగ్ కౌంటర్
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ సైన్యం
- జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడి
- ఐదుగురు చొరబాటుదారులు.. మరణించినట్లు వెల్లడి

# మళ్లీ మస్క్ నంబర్ వన్




ఫోర్బ్స్ సంపన్నుల జాబితా2025 విడుదల
టాప్ ప్లేస్‌ల ఎలాన్ మస్క్
ఆసియాలో ముకేశ్ అంబానీ టాప్

## తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై
# ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష




- దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలు
- గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్
- ప్రత్యేక సమయాలతో,సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపై చర్చ

## చంద్రబాబు ప్రతి అడుగులో మోసం..
# పాలనలో అబద్ధం




- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అధికారాన్ని అందుకొంటుంది
- కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన
- 2.0లో కార్యకర్తలకు తోడుగా ఉంటానని మీకు మాట ఇస్తున్నా
- పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ భరోసా
- తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులకు ఉద్దేశించి మాట్లాడిన జగన్

# మొదటిపేజీ తరువాయి

## భారత్-పాక్ సరిహద్దు వద్ద మరోసారి అలజడి



భారత సైన్యం మరోసారి దాయాది దేశం పాకిస్థాన్ సైనికుల ఆటకట్టించాయి. పాక్ సైన్యం చేసిన చొరబాటు యత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా భగ్నం చేశాయి. దాయాది దేశ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి.ఏప్రిల్ 1న కృష్ణ ఘాటి సెక్టార్ వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని తెలిపాయి. ఈ నేపథ్యంలో అక్కడ మందుపాతర పేలిన ఘటన చోటుచేసుకుంది.ఆ తర్వాత పాక్ సైన్యం కాల్పులు జరిపి, ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు పేర్కొన్నాయి. అందుకు దీటుగా బదులిచ్చిన భారత సైన్యం, ఎదురుకాల్పు జరిపినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనలో ఐదుగురు చొరబాటుదారులు.. మరణించినట్లు తెలుస్తోంది. తమ వైపు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని భారత ఆర్మీ వెల్లడించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని తెలిపింది.గత రెండు నెలలుగా నియంత్రణ రేఖ వెంబడి చొరబాటు ప్రయత్నాలు, కాల్పులు ఘటనలు గణనీయంగా పెరిగాయి.ఉగ్రవాదులతో కలిసి పాక్ సైన్యం అనేకసార్లు చొరబాటు ప్రయత్నాలకు చేసినా వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో వద్ద పాక్ సైన్యం కాల్పులు జరపడంతో పాటు పేలుడు పదార్థాలతో దాడులు చేశాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతను తగ్గించే ఉద్దేశంతో 2021లో భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించాయి. అయితే ఈ మధ్య కాలంలో పాక్ తరుచూ నిబంధలను ఉల్లఘించడం ఆందోళన కలిగిస్తుంది.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు



ఏపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన నేత కొణిదల నాగబాబు, బీజేపీ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఇద్దరు నేతలతో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు.జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసనమండలి సభ్యునిగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేశారు. గత మార్చి నెలలో జరిగిన శాసనసభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచనలకు అనుగుణంగా నాగబాబు శాసనమండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. శాసనమండలి ఛైర్మన్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకరంగా కలిశారు.

## మళ్లీ మస్కే నంబర్ వన్




ఫోర్బ్స్ సంపన్నుల జాబితా-2025లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. రూ.28.3 లక్షల కోట్ల నికర విలువతో మస్క్ తొలిస్థానంలో నిలిచారు. టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ సంపద గతేడాదితో పోలిస్తే రూ.12 లక్షల కోట్ల పైగా పెరిగింది. మస్క్ తర్వాత రూ.17.9 లక్షల కోట్ల సంపదతో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచాడు. రూ.17.8 లక్షల కోట్ల నికర విలువతో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మూడో స్థానం దక్కించుకున్నారు.

**నెం-1 అంబానీ**

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో భారత్ తరఫున ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ రూ.7.6 లక్షల కోట్ల సంపదతో 18వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ రూ.4.6 లక్షల కోట్ల సంపదతో ఈ జాబితాలో 28వ స్థానం దక్కించుకున్నారు.చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ రూ.5.4 లక్షల కోట్ల సంపదతో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 23వ స్థానం దక్కించుకున్నారు. అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ రూ.4.7 లక్షల కోట్ల సంపదతో 26వ స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం అమెరికాలో 902 మంది, చైనాలో 516 మంది, భారత్‌లో 205 మంది బిలియనీర్లు ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఈ సారి ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా 288 మంది బిలియనీర్ల పేర్లు చేరినట్లు తెలిపింది.

# తిరుమలలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్ష

మొదటిపేజీ తరువాయి



తిరుమలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలు చర్చించారు సీఎం.తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు సచివాయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు... సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది.శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ.

# ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్



మొదటిపేజీ తరువాయి

ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6.87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి.ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

# బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం..!

మొదటిపేజీ తరువాయి



ఎమ్మెల్యేలు, సిద్ధిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రతి అడుగులో మోసం.. పాలనలో అబద్ధం

మొదటిపేజీ తరువాయి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అధికారాన్ని అందుకొంటుందని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.రాబోయే రోజుల్లో వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. జగన్ 2.0లో కార్యకర్తలకు తోడుగా ఉంటానని మీకు మాట ఇస్తున్నానని పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులకు ఉద్దేశించి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మాట మీద నిలబడే పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. తమ కోసం తపించే గుండె రావాలని ప్రజలు కోరుకొంటున్నారని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన జడ్పీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు,ఉప సర్పంచ్ స్థానాలకు 57 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే ఏడు చోట్ల అధికార పార్టీకి గెలిచే పరిస్థితి లేక ఎన్నికలు వాయిదా వేశారని పేర్కొన్నారు. మరో 50 చోట్ల వాయిదా వేసే పరిస్థితి లేక పోవడంతో ఎన్నికలు జరిపారన్నారు. అలా నిర్వహించిన 50 స్థానాల్లో 39చోట్ల వైఎస్ఆర్ సీపీ గెలిచిందని చెప్పారు. ఇది వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు గొప్పగా తెగింపు చూపించి..గెలిచారని తెలిపారు.తెలుగుదేశం పార్టీకి ఎక్కడా కూడా కనీసం గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేదన్నారు. గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేకపోయినా సరే... ఈ మాదిరిగా మభ్యపెట్టి, భయపెట్టి, ఆందోళనకు గురిచేసి, ప్రలోభాలు పెట్టి.. ఏకంగా పోలీసులను వాడుకుని దౌర్జన్యాలు చేస్తూ ఈ ఎన్నికలు నిర్వహించారని పేర్కొన్నారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబుకు నిజంగా బుద్ధీ జ్ఞానం రెండూ లేవని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో మనకు బలం లేనప్పుడు ఎవరైనా పోటీ చేయకుండా హుందాగా వదిలేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ చంద్రబాబు అలా చేయకుండా నేను ముఖ్యమంత్రిని, నా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి.. నాకు బలం ఉన్నా లేకపోయినా ప్రతి పదవీ నాకే కావాలి. ఎవరినైనా నేను భయపెడతాను, కొడతాను, చంపుతాను, ప్రలోభపెడతానని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మనం చూస్తున్నామని వివరించారు. ఇది ధర్మమేనా? న్యాయమేనా? అన్నది రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సూచించారు.ఎన్నికల మేనిఫెస్టోలో 143 హామీలతో కూటమి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి... ప్రతి ఇంటికి వాళ్ల కార్యకర్తలను పంపేట్లు పంచారన్నారు. ప్రతి ఒక్కరికీ చంద్రబాబు బాండ్లు పంపించాడని ప్రలోభపెట్టి.. ఎన్నికల్లో గెలిచారన్నారు. గెల్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు ఏమయ్యాయని ఎవరైనా అడగడానికి దైర్యం చేస్తే.. ఆ స్వరం కూడా వినిపించకుండా చేయాలని తాపత్రయపడుతున్నారన్నారు. అంతే తప్ప ఆ హామీలు నెరవేర్చాలని కాని, ప్రజలకిచ్చిన మాట నెరవేర్చాలని కానీ చంద్రబాబు అడుగుల్లో కనిపించడం లేదని స్పష్టం చేశారు.ప్రతి అడుగులోనూ మోసం, పాలనలో అబద్దాలే కనిపిస్తున్నాయి. సూపర్ సిక్స్‌లు,సూపర్ సెవెన్‌లు గాలికెగిరిపోయి.. మోసాలుగా కనిపిస్తున్నాయి.చివరకు చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మీ జగన్ పాలనలో.. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా ఏదో ఒక బటన్ నొక్కే పరిస్థితి ఉండేది. ఇలా ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు జరిగిందన్నారు. నాలుగు వేళ్ల నోట్లోకి పోయేయన్నారు.చంద్రబాబు వచ్చిన తర్వాత నాలుగు వేళ్ల నోట్లోకి పోవడం మాట అటుంచి.. ఉన్న ప్లేటును కూడా తీసేశాడని వ్యంగ్యంగా అన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజల్లోకి పోలేడు, కార్యకర్తలను పంపించి ప్రజలకు ఫలానా మంచి చేశామని చెప్పే పరిస్థితి లేదన్నారు. స్కూళ్లు నాశనం అయిపోయాయి. ఇంగ్లీష్ మీడియం గాలికెగిరి పోయిందన్నారు.నాడు నేడు పనులు ఆగిపోయాయి. టోఫెల్ క్లాసులు తీసేశారు. మూడో తరగతి నుంచి టోఫెల్ పీరియడ్ పెట్టి మన పిల్లలను గొప్పగా



చదివించాలని ఆరాటపడే ఆలోచనలూ గాలికెగిరిపోయాయన్నారు. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్ లేదు. ఎనిమిదో తరగతి పిల్లలకు ప్రతి సంవత్సరం ట్యాబులు పంపిణీ ఆగిపోయిందని చెప్పారు.ఇంకా వైఎస్ జగన్ ఏమన్నారంటే.. వైద్యం పరిస్థితి అలాగే ఉంది. మామూలుగా ఆరోగ్యశ్రీకి నెలకు రూ. 300 కోట్లు ఖర్చువుతుంది. 11 నెలలకు నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.3500 కోట్లు బకాయిలు పెట్టాడు. చివరకు ఆరోగ్య శ్రీ కింద నెట్ వర్క్ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్యం చేయడానికి సుముఖంగా లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి.104, 108 ఆంబులెన్సులు గురించి చెప్పాల్సిన పని లేదు. వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడుపోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ. 20 వేలు ఇస్తామని నమ్మబలికాడు.చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమౌంట్ లేదు. బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరోవైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది.మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు. అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే.. మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు. ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి.విశాఖపట్నంలో ఉన్న 98 స్థానాలకు 56 స్థానాలకు పైగా వైయస్సార్సీపీ గెలిచింది. ప్రజాస్వామ్యయుతంగా వైయస్సార్సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరేటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. నా అక్కచెల్లెమ్మలు చాలా గట్టిగా నిలబడ్డారు. అలాంటి సంఘటనలు విన్నప్పుడు చాలా సంతోషం అనిపించిన సందర్భాలున్నాయి.ఇలాంటి ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో... ఈ ఎన్నికల్లో మీరు చూపించిన గొప్ప స్ఫూర్తితో చంద్రబాబు అనే వ్యక్తి ఇలాంటి తప్పుడు పనులు చేయడం తప్పు అనే సందేశం మీ ద్వారా వెళ్లింది. కష్ట సమయంలో ఉన్న కార్యకర్తకు ఒక్కటే చెబుతున్నాను. ఈ కష్ట కాలంలో మీరు చూపించిన ఈ స్ఫూర్తికి, ఈ నిబద్ధతకు మీ జగన్ ఎప్పుడూ మీకు రుణపడి ఉంటాడు.రాబోయే రోజులు మనవే. కళ్లు మూసుకుంటే మూడేళ్లు గడిచిపోతాయి. ఈ సారి కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వస్తుంది. ఈ సారి వచ్చినప్పుడు మీ జగన్ కార్యకర్తల కోసం కచ్చితంగా ఉంటాడు. జగన్ 1.0 పాలనలో కార్యకర్తల కోసం చేయాల్సినంత చేయలేకపోయి ఉండవచ్చు. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే కోవిడ్ వచ్చింది. కోవిడ్ సమయంలో రెండేళ్లు ప్రజల గురించి, వాళ్ల ఆరోగ్యం గురించే మొత్తం ఎఫెర్ట్ పెట్టాం.కాబట్టి కార్యకర్తలకు తోడుగా ఉండాల్సినంత తోడుగా ఉండి ఉండకపోవచ్చు. కానీ జగన్ 2.0 లో అలా జరగదు. అందరికీ మాట ఇస్తున్నాను. కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటాను. కార్యకర్తల కోసం జగన్ ఎంత గట్టిగా నిలబడతాడో వచ్చే ఎన్నికల తర్వాత మీ జగన్ చేసి చూపిస్తాడు. చంద్రబాబునాయుడు మోసాలు క్లైమాక్స్ కి చేరాయి. ఈ మధ్య కాలంలో మాట్లాడుతూ ఆయన పీ-4 అని కొత్త మోసం తీసుకొచ్చాడు.పీ-4 విధానం అంటే సమాజంలో ఉన్న 20శాతం పేదవారి బాగోగులు అన్నింటినీ 10 శాతం సంపన్నులకు అప్పగిస్తాడంట. ఈ మనిషి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. అసలు చంద్రబాబుకు రాష్ట్రంలో ఎన్ని తెల్లరేషన్ కార్డులు ఉన్నాయో తెలుసా?. రాష్ట్రంలో 1.61 కోట్ల ఇళ్లు ఉంటే 1.48 కోట్ల వైట్ రేషన్ కార్డులు ఉన్నాయి. అంటే 90 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు.రాష్ట్రంలో కేవలం 8.60 లక్షల మంది మాత్రమే ఆదాయపన్ను కడుతున్నారు. 25 లక్షల మంది ఐటీ ఫైల్ చేస్తున్నారు. అంటే 8.60 లక్షల మందికి 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డు దారులను అప్పగించాలి. రాష్ట్రం అప్పులు రూ.10 లక్షల కోట్లు అంటాడు. ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ డాక్యుమెంట్లలోనే రాష్ట్రం అప్పు రూ.6.50 లక్షల కోట్లు అని చూపించాడు.మరో రెండు రోజుల పోతే రూ.12 లక్షల కోట్లు అని రూ.14 లక్షల కోట్లు అని చెబుతాడు. కారణం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఎగ్గొట్టడానికే ఈ దిక్కుమాలిన అబద్దాలు చెబుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


తొలివార్త
సమగ్ర సమాచార పత్రిక

గురువారం 03 - 04 - 2025

# బాలాపూర్ మండల తహసిల్దార్‌కు బీజేపీ వినతి

# రేషన్ షాప్‌లలో పారదర్శకత కోసం కీలక డిమాండ్లు





PRADHANMANTRI
GARIB KALYAN
ANNA YOJANA

NSFA-LAST-RECEIPT

Transaction Date : 2025-04-02 1:48 18
Receipt No : 25040... 42498
Shop ID : 1589...
RC No : 36536004952
Card type : PHH/FSC

| ItemName(Tot) | PrevQty | AvailQty | Price | Total |
| --- | --- | --- | --- | --- |
| Fortified Sannabiyyam(24kg) | 0 | 24 | 0.0 | 0.00 |

TOTAL PRICE: Rs 0.00

Cost to be paid : Free

Total Allocation : 24 Kgs
Central Allocation : 20 Kgs
Central Economic Cost Rs: 36.7
Subsidy by Central Govt Rs. :73

State Allocation :4 Kgs
State Economic Cost Rs: 38.18
Subsidy by State Govt Rs. :156. 2Kgs

Please call 1967/18004254814 i case of any issues

**తొలివార్త , 02 ఏప్రిల్ :** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తహసిల్దార్ కి ప్రత్యేక వినతిపత్రం అందజేయడం జరిగింది.ముఖ్యంగా ప్రతి రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా లక్షలాది పేదలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేస్తున్నందున,ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు మోడీ చిత్రపటం రేషన్ షాపుల్లో ఉండాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, రేషన్ డీలర్లు సరుకులు పంపిణీ చేసిన వెంటనే లబ్ధిదారులకు పూర్తి వివరాలతో కూడిన రసీదు అందించాల్సిందిగా ఎమ్మార్వో గారిని కోరారు.ఈ రసీదులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా స్పష్టంగా ఉంది కావున రసీదు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని రేషన్ షాప్‌లలో రసీదు ఇవ్వకుండా సరుకులు మాత్రమే పంపిణీ జరుగుతోందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భారతీయ జనతా పార్టీ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రతి లబ్ధిదారుడు రేషన్ తీసుకున్నపుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించింది. ప్రతి రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటాన్ని 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని,ఇది అమలు కాకుంటే బాలాపూర్ మండల కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోచ నాయకులు నడిగూడ యాదగిరి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గౌరవ మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన,సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, తీగల సురేందర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,అరవింద్, బంగారు రాహుల్, భరత్ ముదిరాజ్, సైదులు, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ గౌడ్, యాతం వెంకటేష్, తోట ఆరేందర్ రెడ్డి, బంగారు బాలకృష్ణ, మల్లెల మహేందర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జనలో పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్




**తొలివార్త , 02 ఏప్రిల్ :** బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఈరోజు న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేపట్టాలని,తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో మరియు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని ఈ 42 శాతాన్ని పార్లమెంట్ లో చట్టం చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వ రావు ఎస్పీ నాయుడు చేగోండి మురళి నక్క నాగరాజు యాదగిరి శ్రీను చిలుకూరి రాజేష్ హరితేజ కృష్ణ తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## టి జి ఆర్ టి సి భక్తులకు రాముల వారి కళ్యాణ తలంబ్రాలు పంపించే కార్యక్రమం



**తొలివార్త , 02 ఏప్రిల్ :** టి జి ఆర్ టి సి శ్రీ రామభక్తుల కోసం రూ.151 చెల్లిస్తే మనం ఇచ్చిన చిరునామాకు బద్రాచల రాముల వారి కళ్యాణ తలంబ్రాలు పంపించే కార్యక్రమానికీ సంబందించిన పోస్టర్ ను ఆర్ కె పురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆవిష్కరిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రదాన అర్చకులు లక్ష్మణా చార్యులు, పూర్వ దేవాలయా చైర్మన్ జగిని రమేష్ గుప్త, తాలటి రమేష్ నేత, జర్నలిస్ట్ నాయకుడు గుండ చంద్ర శేఖర్,టి జి ఆర్ టి సి స్టాఫ్ కతుల బాలరాజు తదితర భక్తులు పాల్గొన్నారు.

## ప్రార్థనా మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు శ్రీకారం : బిసి రాజారెడ్డి





**తొలివార్త , 02 ఏప్రిల్ :** బనగానపల్లె పట్టణంలోని మసీదులు, ఆలయాలు, చర్చిలకు రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయల విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణ బనగానపల్లె పట్టణంలోని ఆయా ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు బనగానపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, మధ్య , చిన్న ప్రార్థన మందిరాలు ఉన్నాయని, ఆయా ప్రార్థన మందిరాలకు సంబంధించి కొంతమంది పెద్దలు తనను సంప్రదించి తాగునీటికి ఇబ్బంది ఉందని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.బనగానపల్లె పట్టణంలోని ఆయా మసీదులు, ఆలయాలు, చర్చిలలో రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయా ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పెద్దలు తనను సంప్రదిస్తే వాటిని పరిశీలించి అవసరమైన వారందరికీ వరుస క్రమంలో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని అన్ని ప్రధాన మసీదులు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1500 లీటర్ల కెపాసిటీ తో గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తో పాటు 80 లీటర్ల కెపాసిటీ గల బ్లూ స్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న ప్రార్థన మందిరాలకు 500 లీటర్ల కెపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్ మాత్రమే ఏర్పాటు చేస్తామని తెలిపారు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రేకుల షెడ్డు గాని , ఆర్‌సిసి స్లాబ్ రూమ్ గాని ప్రార్థనా మందిరాల వారే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాంట్ లోపల లోపల 10 ఇంటు 10 అడుగులు ఉండాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ వరకు నీటి సౌకర్యం వారే కల్పించుకోవాలన్నారు. షెడ్డు లోపల వైరింగ్, పైపుల ఫిట్టింగ్ తాము చేసి ఇస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిసి కాలనీ మాసుమ్ భాషా ఖాద్రీ మసీదు పేష్ మామ్ ఇస్మాయిల్ మియా,మదర్ థెరిస్సా చర్చి ఫాదర్ బాబురాజ్ , ఆంజనేయ స్వామి దేవస్థానం పూజారి పి.ఆనంద ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

# ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీగారి అజెండా

మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు ఇవ్వడం దారుణం

డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎన్నికైన వారికి శుభాకాంక్షలు

క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడమే లక్ష్యం

డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త (ఇంచార్జి)



**తొలివార్త , 02 ఏప్రిల్ :** డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడానికి, మరియు రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసుకోవడానికి, రాష్ట్రములో షర్మిలమ్మ ను ముఖ్య మంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్క నాయకుడు కృషి చేయాలనీ నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ జంగిటి లక్ష్మి నరసింహ యాదవ్ గారి సలహా సూచనల మేరకు నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ని పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై ఎస్ షర్మిలరెడ్డి గారు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి ప్రాధాన్యత కలిపిస్తాం. పోరాటాల ద్వారానే నాయకత్వం బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని. రాజకీయాల్లో ఉన్న వారెవరైనా ప్రజల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లును తీసుక రావడం జరిగినదని,ముస్లింల మనోభావాలు దెబ్బతీయడానికి మోడీ అజెండాగా పెట్టుకున్నారని,మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన మద్దతు ఇవ్వడం దారుణమని,కూటమి ప్రభుత్వం ప్రతి విషయంలోనూ అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం గా, పని చేయాలనీ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**హర్షం వ్యక్తం చేసిన డోన్ అసెంబ్లీ కాంగ్రెస్ కమిటీ**

డోన్ అసెంబ్లీ నియోజకవర్గ నుంచి నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ కీ ఎంపిక చేసినందుకు నంద్యాల జిల్లా అధ్యక్షులకు జె. లక్ష్మి నరసింహ యాదవ్ కు ధన్యవాదములు తెలియ చేస్తూ,నూతంగా ఎన్నికైన వారికీ హర్షం వ్యక్తం చేసిన డోన్ అసెంబ్లీ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, డోన్ మండల అధ్యక్షులు పి. హుస్సేన్, డోన్ పట్టణ అధ్యక్షులు వై. శేఖర్, బేతంచెర్ల మండల అధ్యక్షులు డి రామాంజనేయులు, ప్యాపీలి మండల అధ్యక్షులు ఎస్.మహేంద్ర నాయుడు లు శుభాకాంక్షలు తెలియ చేశారు. నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ కీ డోన్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన వారి జాబితా

1.ఉన్నిగొర్ల జనార్దన్,డిసిసి ఉపాధ్యక్షులు.
2.ఎం. జయరాముడు డిసిసి అధికార ప్రతినిధి (డిసిసి స్పోక్స్ పర్సన్ )
3.పి. జీవన్ బాబు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు
4.వడ్డే రాజశేఖర్ డిసిసి ప్రధానకార్యదర్శి (%ాతీస్త్ర)
%5.ఆర్. గోపినాథ రావ్,ప్రధాన కార్యదర్శి
6.పి. శివ రాముడు, కార్యదర్శి
7.కె. లోక్ నాథ్ సహాయ కార్యదర్శి
8.నాగరాజ్, కార్యదర్శి
9.ఆర్. మల్లికార్జున, సహాయ కార్యదర్శి
10.మధు సుధన్ రెడ్డి,సహాయ కార్యదర్శి.
11.ఖాజా వలి, సహాయ కార్యదర్శి
12.హుస్సేన్ వలి, సహాయ కార్యదర్శి.
13.మధు, సోషల్ మీడియా కన్వీనర్.

## పాణ్యం గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలకు పరిష్కారం

గౌరుచరిత రెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే



**తొలివార్త , 02 ఏప్రిల్ :** కర్నూలు నగరం,మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిఆధ్వర్యంలో గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ పరిధిలోని 16వార్డ్ ల నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించినట్లు చెప్పారు.అర్జీదారుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చిచారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్లు పెంచాలి

ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలి ఎస్ఎఫ్ఐ



**తొలివార్త , 02 ఏప్రిల్ :** నిత్యం వలసలకు నిలయంగా మారిన కర్నూలు జిల్లాలో అమ్మాయిలు తమ చదువును కొనసాగించాలంటే తల్లిదండ్రులకు పెద్ద భారమైపోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి అబ్దుల్లా,రంగప్ప అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసులుకు కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో చదువుకోవడం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీట్లు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతికి చెందిన ప్రజలు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్టల్లో ఉంచి అమ్మాయిలకు చదువులు చెప్పించలేకపోతున్నారు.అలాగే ప్రభుత్వ కెజిబివిలో ఉచితంగా చదివిద్దాం అంటే వేల సంఖ్యలో విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే కేవలం 40 సీట్లు మాత్రమే భర్తీ చేయటం వల్ల మిగతా విద్యార్థులు చేసేది ఏమీ లేక చాలా మంది అమ్మాయిలు వారి చదువును మధ్యలోనే వదిలేసి తల్లిదండ్రులతో కలసి సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు.అలాగే చిన్న వయసులోనే వివాహాలు చేసుకుంటున్నారు.కాబట్టి ఈ విద్యా సంవత్సరం మన జిల్లాలోని కెజిబివి చదువుకోవాలనే ఆసక్తి ఉన్న అమ్మాయిలందరికీ విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యతగా గుర్తించి,వారి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనే ప్రతి అమ్మాయికి కెజిబివి చదువుకొనేలా సీట్లు పెంచి అమ్మాయిల పురోభివృద్ధికి దోహదపడాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రజా ఉద్యమాలకు వందనాలు

ఉద్యమాలే నవసమాజ నిర్మాణానికి పునాది , ఉద్యమం ఉరకలేస్తుంది



**తొలివార్త , 02 ఏప్రిల్ :** శ్రమజీవులు కడలి వలె కదం తొక్కుతున్నారు. కార్యకర్తలు కెరటాల వలె పరుగెత్తుతున్నారు.పాలకులు శ్రమజీవుల సమస్యకు పరిష్కారం చూపలేక పాశవికంగా దాడులు చేస్తున్నారు.బాష్పవాయువు,నీటి ఫిరంగులు,రబ్బరు బుల్లెట్లు శ్రమజీవుల శరీరలపై ఉప్పెనలా ఎగిసి పడుతున్న చమట బిందువులవలె అనిపించాయి.సముద్ర అటుపోట్లే మదిలో మెదులుతూ ఉవ్వెత్తున సాగిన శ్రామిక వర్గం,పాలకుల వైఫల్యంను ప్రశ్నించేలా అంకుటిత దీక్షతో సాగిన యుద్ధంలో నిశబ్దంగా ముగ్గురు తూటాలకు బలయ్యారనే శబ్దగోష ద్వారా కార్యకర్తలే నాయకులయ్యారు. ప్రజరక్షకులుగా మారి వందలాది మంది గాయలై రోడ్డున పడ్డ వారిని రక్తం చిందించిన కార్యకర్తలను ఆస్పటలకు తరలించారు.ఉద్యమ ఆత్మీయత కన్నీటి గాథలెన్నో కనులారా చూసిన పాల్గొన్న ప్రజా కార్యకర్తల్లో మెలిగే అంగన్వాడీ,విద్యుత్ ఉద్యమ కెరటాలు ఎన్నో వారే ఉద్యమ స్ఫూర్తితో నిఖార్స్ గా పోరాడే కమ్యూనిస్టు కార్యకర్తలు వారికి ఈ అక్షరాలతో అరుణాభివందనాలు అలాంటి ఉద్యమ పోరాటాల విజయం,ఉద్యమాలే నవసమాజ నిర్మాణానికి పునాది అనే వాస్తవాన్ని భవిష్యత్ తరానికి తెలియచేసి మరో చైతన్య సమాజానికి నాంది పలుకుతున్న నేపథ్యంలో మదురైలో ప్రారంభమైన సిపిఎం 24వ జాతీయ మహాసభ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు, లక్ష్మీనగర్,కర్నూలు.

## హ్యూమాని టేరియన్ అంతర్జాతీయ అంబాసిడర్ గా గుర్తింపు






**తొలివార్త , 02 ఏప్రిల్ :** లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు ఇరాన్ దేశానికి చెందిన యు .ఎన్. సి డబ్ల్యూ. పి అంతర్జాతీయ సంస్థ నుంచి హ్యూమాని టేరియన్ అంతర్జాతీయ అంబాసిడర్ గా గుర్తింపు.ఇరాన్ దేశానికి చెందిన యునైటెడ్ నేషన్స్ సెంటర్ ఫర్ వరల్డ్ పీస్ అంతర్జాతీయ సంస్థ నుంచి అంతర్జాతీయ హ్యూమాని టేరియన్ అంబాసిడర్ గా గుర్తింపు సర్టిఫికెట్ ను నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అంబాసిడర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ కు అంతర్జాల సదస్సులో అందజేసింది. ఈ అరుదైన గౌరవం దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందని మానవ హక్కులు, ప్రపంచశాంతి మహిళా సాధికారికత ,సాంస్కృతి సంప్రదాయాలపై అంతర్జాతీయ సంస్థలు వివిధ దేశాల ప్రతినిధులతో నిర్వహించే అంతర్జాతీయ సదస్సులలో భాగస్వామ్యం కావడం వల్ల ఈ అరుదైన గౌరవం దక్కడం మరింత సామాజిక సేవ చేయడానికి స్ఫూర్తినిచ్చిందని రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.

# రాయలసీమ యూనివర్సిటీని సందర్శించిన ఇన్ఛార్జ్ వైస్ చాన్సులర్ ఆచార్య వి.ఉమ



**తొలివార్త , 02 ఏప్రిల్ :** రాయలసీమ యూనివర్సిటీ ఇన్ఛార్జ్ వైస్ఛాన్సులర్ ఆచార్య వి.ఉమ బుధవారం వర్సిటీని సందర్శి ంచారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ వి.సి.గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య ఉమను రాయలసీమ యూనివర్సిటీ ఇన్ఛార్జ్ వి.సిగా నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం 56ను 25.03.2025న విడుదల చేసింది.రాయలసీమ యూనివర్సిటీ వి.సి. ఆచార్య వి.వెంకట బసవరావు వ్యక్తిగత పర్యటన నిమిత్తం అమెరికాకు వెళ్లినకారణంగా ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇన్ఛార్జ్ వి.సి.ఆచార్య వి. ఉమకు రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు స్వాగతం పలికారు. అనంతరం వి.సి.ఛాంబరులో సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి.కృష్ణారెడ్డి,ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. నరసింహులు,డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పి.వి.సుందరానంద్,రీసర్చ్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి,డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్. భరత్ కుమార్,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లుతో ఆచార్య ఉమ సమావేశమై వర్సిటీకి సంబంధించిన విషయాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లుతోపాటు వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఇన్ఛార్జ్ వి.సి.కి శుభాకాంక్షలు తెలిపారు.


# యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.... ఎస్ఎఫ్ఐ





**తొలివార్త , 02 ఏప్రిల్ :** ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయకుండా ఆపాలని పచ్చని ప్రకృతిని కాపాడాలని జీవరాశులు, పక్షులు ఉన్న పచ్చని ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు యూనివర్సిటీ భూములను వేలం వేయ్యొద్దు అని నిరసన తెలియజేస్తున్న విధ్యార్థుల పై లాఠీ ఛార్జ్ చేయడం సరికాదని ఆయన అన్నారు యూనివర్సిటీ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ అండగా ఉండి ఉధ్యామాలు చేస్తాం అని ఆయన అన్నారు రేపు యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా ఛలో సెక్రెటేరియట్ ముట్టడికి సిద్ధం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేష్, శశాంక్, నితిన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
సమగ్ర సమాచార పత్రిక
గురువారం 03 - 04 - 2025

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!




సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్యాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ు ం ద ్ ు క ్ ు

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వాఙ్మయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, ‘యుగ సహస్ర యోజన పరభాను’ అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే ‘యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది ‘భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు’ అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

‘నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే’

‘జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే’ అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి ‘లైట్ థెరపీ’ అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే ‘ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్’ అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. ‘అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా’ అంటాడు ధర్మరాజు. ‘మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం’ అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన ‘అక్షయ పాత్ర’ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే ‘శమంతక మణి’ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ూ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ూ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం


శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. ‘రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు’ అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన‘ఆదిత్య హృదయం’. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాఁల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ూ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ూ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.

# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని ‘నేచురల్ ఆస్పిరిన్’ అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

# చలి పంజాకు గురికాకుండా



సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళ్లు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయిలు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది. ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది. చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

# ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక







దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు ఆపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

### కనువిందు చేసే అందాలు

చేతిలో డబ్బుల్లేని కాలం దాపురించడంతో బతుకు దెరువు కోసం కూలీనాలీ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గూడేల్లో దర్జాగా ఉన్న బంజారా బతుకులు పట్నాల్లో పరుగులు తీయడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో వాళ్లకే సొంతమైన అల్లికలు చిక్కుల్లో పడ్డాయి. అలా మెరిసే అద్దాలు దారాల కుట్లకు దూరమయ్యాయి. రంగురంగుల అతుకులు ఆదరించేవాళ్లు లేక గతుక్కుమన్నాయి. అల్లి'కళ'కు దూరమై సంప్రదాయ వస్త్రశ్రేణిని కాదని సింథటిక్ చీరలు చుట్టుకుంటున్నారు బంజారా మహిళలు. ఆరోగ్యవంతమైన వస్త్రధారణ వదిలి రోగాల్ని అంటించే వస్త్రాలను ఆదరిస్తున్నారు. ఈ దయనీయమైన స్థితిని ఆశా పాటిల్ గుర్తించింది. విజయపురలో పుట్టిన ఆమె చిన్నప్పటి నుంచి లంబానీల దుస్తులు, వాటి ప్రత్యేకతలను ముచ్చటపడి చూస్తూ ఉండేది. కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల లంబాడీల దుస్తులు మాయమవడం ఆమెను కలచి వేసింది. ఆ సామాజిక వర్గంలో ఎంబ్రాయిడరీ మెలకువలు తెలిసిన మహిళల్ని చేరదీసి ఆ కళను బతికించే పనికి పూనుకున్నది. బంజారా కసూతి అనే సంస్థను ప్రారంభించింది. సృజనాత్మకమైన అల్లికల్లో చేతి వృత్తుల వారి నైపుణ్యాలను, సంప్రదాయ దుస్తులను కాపాడుకోవడం ఈ సంస్థ లక్ష్యం.

### పల్లెల్లో ఫ్యాషన్ పాఠాలు

హస్తకళలు, సంస్కృతిని కాపాడుకోవడం కోసం పాటుపడితే కడుపునిండట్లేదనే హస్తకళాకారులు ఇతర వృత్తులకు మారిపోతున్నారు. ఈ రెండు పరిణామాలతో ఎన్నో హస్తకళలు అంతరించి పోతున్నాయి. అవసాన దశలో ఉన్న లంబాడీ ఎంబ్రాయిడరీ, చేనేత హస్తకళలను కాపాడుకోవాలంటే ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడం కూడా బంజారా కసూతి లక్ష్యంగా పెట్టుకుంది. విజయపుర సమీప గ్రామాలను ఒక యూనిట్‌గా ఆశా పాటిల్ ఎంపిక చేసుకుంది. ఆ గ్రామాల్లో అల్లిక నైపుణ్యం ఉన్న 18 మంది బంజారా మహిళలను గుర్తించింది. వారంతా కలిసి పనిచేసేందుకు, కొత్త పనులు నేర్చుకునేందుకు సిద్ధపడ్డారు. మార్కెట్‌కి అనుగుణంగా ఆధునిక దుస్తులపై లంబాడీల అల్లికల డిజైన్లు వేసేందుకు వాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఎంబ్రాయిడరీలో వాళ్లకు ఉన్న నైపుణ్యంతోపాటు అందులో రాటుదేలేలా, పనిచేసేలా ప్రోత్సాహాన్ని అందించింది ఆశా. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఆధునిక దుస్తులు, మార్కెట్ గురించి అవగాహన కల్పించింది. బంజారా కసూతి ప్రయాణం మొదలైన తర్వాత ఆశా పాటిల్‌తో కలిసి పనిచేసేందుకు సీమా కిశోర్ చేయి కలిపింది. ఇద్దరూ కలిసి లంబాడీ కళను, సంప్రదాయాలను కాపాడుతూ రేపటి కోసం కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

### అద్దాల మెరుపులెన్నో

బంజారా కసూతి లక్ష్యం నెరవేర్చేందుకు ఖాదీ, కాటన్, లినెన్, మిక్స్ ఫ్యాబ్రిక్‌లతో రూపొందించిన దుస్తులపై అల్లికల డిజైన్లను వేయించడం మొదలుపెట్టారు. సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాల నెక్, హ్యాండ్ బార్డర్‌లపై అద్దాల మెరుపులు, రంగుల అల్లికలతో ఫ్యాషన్ మార్కెట్‌కి కొత్తందాలు పరిచయం చేశారు. చీరలు, రవికెలకు ఈ అల్లికలు మరింత సొబగుగా కుదిరాయి. ఇక పాశ్చాత్య దుస్తులపై వేసిన బంజారా కసూతి డిజైన్లకు విశేషంగా ఆదరణ లభించింది. యువత డిమాండ్‌కు అనుగుణంగా బంజారా అతివలు అద్భుతాలు చేశారు. ఈ విజయం తర్వాత వస్త్రంతో తయారుచేసిన హ్యాండ్ బ్యాగులు, కుషన్లపై కూడా బంజారా అద్దాల మెరుపులు అద్ది ఇల్లు చక్కదిద్దుకుంటున్నారు.

### ప్రౌడ్ బంజారా

చేనేత వస్త్రాలను, ఎంబ్రాయిడరీని ఈతరానికి నచ్చేలా తీర్చిదిద్దడంలో బంజారా కసూతి కృషి ఫలించింది. అనుకున్నట్టే వాళ్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరడంతో వేరే వ్యవసాయ పనులకు వెళ్లకుండా పూర్తిగా అల్లికలు, కుట్ల పనుల్లోనే ఉండిపోయారు ఆ మహిళలు. ఒక ప్రాంతంలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని మిగతా ప్రాంతాలకు విస్తరిస్తూ పోయారు ఆశా, సీమా. ఇప్పుడు మొత్తం అయిదు ప్రాంతాల్లో బంజారా కసూతి పని చేస్తున్నది. అరవై మంది మహిళలు ఎంబ్రాయిడరీనే జీవనాధారంగా ఎంచుకుని బతుకుతున్నారు. పూర్వికుల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ అల్లికను రేపటి తరం మరచిపోకుండా కాపాడుకునేందుకు వారికి బంజారా కసూతి ఓ అవకాశం కల్పించింది. అంతేకాదు లంబాడీల వేషభాషలపై సమాజంలో ఉండే చిన్నచూపు వల్ల వాళ్ల పిల్లల్లో న్యూనతాభావం పెరిగింది. సంప్రదాయ దుస్తులు ధరించడానికి ఆసక్తి చూపట్లేదు. బంజారా కసూతి ప్రయోగంతో బంజారా వస్త్ర శ్రేణికి నగరాల్లో ఆదరణ పెరిగింది. దీంతో తమ వారసత్వ దుస్తు లు ధరించడం కోసం ఆసక్తి చూపడమే కాదు గర్వంగా భావిస్తున్నారు బంజారా అతివలు.

# సీఎం ఎంపికలో చారిత్రక తప్పిదం



పురాతన పార్టీగా పేరున్న కాంగ్రెస్ దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. వాటిలో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక ఒకటైతే, అతికష్టం మీద అధికారంలోకి వచ్చిన తెలంగాణ రెండవది. పద్నాలుగేండ్ల పాటు ఉద్యమాన్ని నడిపించి, మరో పదేండ్లు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదంగా మారింది. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేని రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో ముఖ్యమంత్రిగా ఎలాంటి మార్పులు తీసుకురాకపోగా రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలపై పోలీసు కేసులు ఆ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంపై కక్షగట్టి కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులపై ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి ప్రభుత్వాన్ని వాడుకుంటున్నారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయాలనే ఆతృతతో ఉన్న రేవంత్‌రెడ్డి ఎంతకైనా దిగజారేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ లాంటి నాయకుడిని అరెస్టు చేసి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న ఆయన ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడం లేదు. ఇవన్నీ కాంగ్రెస్ పరువును దిగజార్చుతున్నాయి. ఒక జాతీయ పార్టీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా దిగజారడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇలాగే తన వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ వైషమ్యాల కోసం ఇలాగే సమయం వృథా చేస్తే ఆ నష్టం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా జరుగుతుంది. ఇక తెలంగాణ ఉద్యమ చిహ్నాలను, రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను మార్చే ఉద్దేశంతో ఉన్న ఆయన మొదట రాజముద్రను మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. తర్వాత టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. ఇలా పేర్లు, చిహ్నాల మార్పులపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆయన జాతీయస్థాయిలో బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలకు, విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పల్చనయ్యే అవకాశం ఉన్నది. ఇక, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. ఇప్పటివరకు రుణమాఫీ పూర్తికాలేదు. దానికోసం ఆశగా ఎదురు చూసిన రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఇలా హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతే రేవంత్‌రెడ్డి మాత్రమే వ్యక్తిగతంగా బాధ్యుడు కాదు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. లేదంటే తెలంగాణలోనే కాదు, మరే రాష్ట్రంలోనూ ప్రజలు ఆ పార్టీని నమ్మరు. అంతెందుకు మహారాష్ట్రలో కాంగ్రెస్ హామీలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేయని హామీలు తమకెందుకని అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు. హామీల అమలుపై కంటే కక్ష రాజకీయాలపై దృష్టిపెడితే ఫలితాలు ఇలాగే ఉంటాయని గ్రహించిన ఆ పార్టీ మహారాష్ట్రలో కర్ణాటక, తెలంగాణ హామీల మాట ఎత్తొద్దని నాయకులకు నిర్దేశించింది. చివరికి కాంగ్రెస్ పార్టీ జరిపిన విజయోత్సవాలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రావడానికి సుముఖత చూపలేదంటే రేవంత్ సారథ్యంలోని ఆ పార్టీ ఏ మేరకు విజయం సాధించిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాలంలో అసలు తెలంగాణలో కనిపించదగిన మార్పేమీ రేవంత్‌రెడ్డి తీసుకురాలేకపోయారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ఆయన ఏడాది గడుస్తున్నా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏదైనా జాతీయ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మిగతా రాష్ట్రాల్లోనూ చెప్పుకొని ప్రచారం చేసుకుంటుంది. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం ఆ పార్టీ జాతీయ నాయకత్వం చెప్పుకోవడానికి సంకోచిస్తున్నది. మామూలుగా కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉన్నది. కానీ, ఎదురుచూసి నిర్ణయం తీసుకుందామన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ దూకుడు మనస్తత్వం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. అధిష్ఠానం సూచనలను తెలంగాణ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. మిగతా నాయకులతో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల ఆయనపై అధిష్ఠానం గతంలో సీరియస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. రూ.15 వేల రైతు భరోసాపై వెనక్కి తగ్గడంపై క్యాబినెట్ సహచరుల సూచనలను ఆయన పట్టించుకున్నట్టు కనిపించలేదు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు విశేష స్థాయిలో ఎందుకు ఉంటుందన్న విషయాన్ని గ్రహించడం లేదు. లగచర్ల సహా ప్రతిపక్షాలు చేసే ఏ పోరాటాలకైనా ప్రజలు భారీగా మద్దతునిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆమె అమలుచేసిన సం క్షేమ పథకాలా? లేదంటే ఆమె విధించిన ఎమర్జెన్సీ నా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచించుకోవాలి. తెలంగాణలో ఎలాగూ విశ్వాసం కోల్పోయింది. ఇప్పటికైనా తెలంగాణలోని నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మార్గ నిర్దేశం చేయకపోతే మిగతా రాష్ట్రాల్లోనూ ఆ పార్టీకి అదే గతి పడు తుంది. ఇందులో అనుమానం లేదు.

# మీ కాళ్లు బలహీనంగా ఉన్నాయా
# వీటిని తినండి.. దృఢంగా మారుతాయి



శరీరంలోని అన్ని అవయవాలు బలంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి ఒక్క అవయవం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్రమంలోనే కొందరు శరీరం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ కాళ్లు బలహీనంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా ఉంటుంది. అలాగే కండరాల నిర్మాణం కూడా సరిగ్గా ఉండదు. దీంతో పాదాల నొప్పులు వస్తుంటాయి. అయితే సరైన ఆహారం తీసుకుంటే శరీరంలోని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉండి కండరాల నిర్మాణం జరగాలంటే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పలు ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కాళ్లను దృఢంగా ఉంచుకోవచ్చు. కాళ్లలో ఉండే కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### చికెన్..

చికెన్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. అయితే చికెన్‌లో లెగ్ పీస్‌లను తింటుంటారు. ప్రోటీన్లు కావాలంటే చికెన్ బ్రెస్ట్ పీస్‌లను తినాలి. లెగ్ పీస్‌లకు కొవ్వు బాగా ఉంటుంది. కనుక లెగ్ పీస్‌లను తినకూడదు. బ్రెస్ట్ పీస్‌లలో ప్రోటీన్లు ఉంటాయి. కనుక బ్రెస్ట్ పీస్‌లను తింటే కండరాలకు బలం కలుగుతుంది. ముఖ్యంగా కాళ్లలో ఉండే కండరాలు నిర్మాణం అవుతాయి. కండరాలు దృఢంగా మారుతాయి. అదేవిధంగా పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతోపాటు కండరాలకు బలం కలుగుతుంది. పెరుగును తింటున్నా కూడా కాళు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. పెరుగులో ఉండే ప్రొబయోటిక్ ఆహారాలు, ప్రోటీన్లు కండరాలకు మేలు చేస్తాయి. కనుక పెరుగును రోజూ తినాలి.

### పనీర్..

పనీర్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పనీర్ ద్వారా మనకు ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో కండరాల నిర్మాణం జరుగుతుంది. కాళ్లు బలహీనంగా ఉన్నవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కాళ్లలోని కండరాలు దృఢంగా మారుతాయి. కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే పాలకూరను తినడం వల్ల కూడా కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల శరీరానికి కావల్సిన క్యాల్షియం లభించడంతోపాటు ప్రోటీన్లు కూడా అందుతాయి. దీంతో కాళ్లు దృఢంగా మారుతాయి. అలాగే కాళ్లు బలంగా మారాలంటే చిలగడదుంపలను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ప్రోటీన్లను, శక్తిని అందిస్తాయి.

### చియా విత్తనాలు..

ఇక సముద్రపు చేపలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఈ చేపలను తింటే మంచిది. దీంతో మన శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కండరాల నిర్మాణానికి ఎంతగానో దోహదం చేస్తాయి. దీంతో కాళ్లు దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. అలాగే క్వినోవాను కూడా తినవచ్చు. ఇవి శరీరానికి ఎంతో శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. ప్రోటీన్లను అందిస్తాయి. దీని వల్ల కాళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా చియా విత్తనాలను కూడా తినవచ్చు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావల్సిన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు లభిస్తాయి. ఇవి కాళ్లను బలంగా మారుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల కాళ్లు బలంగా మారుతాయి. శరీరానికి కూడా శక్తి లభిస్తుంది.

# రాత్రి భోజనం అనంతరం కడుపు ఉబ్బరంగా
# ఉంటుందా అయితే అందుకు కారణాలు ఇవే



ప్రస్తుత తరుణంలో జీర్ణ సమస్యలు అనేవి చాలా మందికి కామన్ అయిపోయాయి. అప్పుడే పుట్టిన శిశువులు కూడా జీర్ణ సమస్యల బారిన పడుతున్నారు. గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం, మలబద్దకం, గుండెల్లో మంటగా అనిపించడం.. ఇలాంటివన్నీ జీర్ణ సమస్యలుగా చెప్పవచ్చు. అయితే వీటిల్లో ఒకటి వచ్చిందంటే మిగిలినవి కూడా ఆటోమేటిగ్గా వచ్చేస్తాయి. కనుక ఏ జీర్ణ సమస్య వచ్చినా దాన్ని తగ్గించుకోవాలి. లేదంటే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఇక చాలా మందికి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కడుపు ఉబ్బరంగా ఉంటుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. అయితే ఇందుకు పలు ప్రధాన కారణాలు ఉంటాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొవ్వు పదార్థాలను తినడం..

రాత్రి పూట చాలా మంది కొవ్వు పదార్థాలను తింటుంటారు. అయితే వీటిని రాత్రి పూట తినకూడదు. రాత్రి భోజనంలో కొవ్వు పదార్థాలను తింటే అవి సరిగ్గా జీర్ణం కావు. పేగుల్లో కదలికలు సరిగ్గా ఉండవు. జీర్ణాశయంలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువ సమయం పాటు ఉంటాయి. ఇలా దీర్ఘకాలంలో రాత్రి పూట కొవ్వు పదార్థాలను తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది. దీన్ని అజీర్తి కారణంగా వచ్చిన కడుపు ఉబ్బరం అని చెప్పవచ్చు. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే ఈరకంగా కడుపు ఉబ్బరం వస్తుంది. ఇక కొందరికి పాలు లేదా పాల ఉత్పత్తులు పడవు. పాలలో ఉండే లాక్టోజ్ అనే పదార్థం కారణంగా ఆయా ఉత్పత్తులను తీసుకున్నప్పుడు సరిగ్గా జీర్ణం కావు. ఇవి గ్యాస్ ట్రబుల్ ను కలగజేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. మీరు పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకున్నప్పుడు కడుపు ఉబ్బరం వస్తుంటే వాటి వల్లే ఆ సమస్య వస్తుందని గమనించాలి.

### ఫైబర్‌ను తీసుకోవడం..

కొందరికి ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకుంటే పడదు. అజీర్తి, గ్యాస్ ఏర్పడుతాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకుంటే కడుపు ఉబ్బరం ఏర్పడితే ఆయా ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే శీతల పానీయాలు, సోడాలను తాగడం వల్ల కూడా కొందరికి పడవు. ఫలితంగా గ్యాస్ ట్రబుల్ సమస్య ఏర్పడుతుంది. ఇది పొట్ట ఉబ్బరాన్ని కలగజేస్తుంది. అదేవిధంగా సోడియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా సరిగ్గా జీర్ణం అవకపోతే గ్యాస్ ఏర్పడి పొట్టలో ఉబ్బరం వస్తుంది. దీంతోపాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

### అతిగా భోజనం చేయడం..

కొందరు అతిగా భోజనం చేస్తుంటారు. రాత్రిపూట సహజంగానే వారు ఎక్కువ ఆహారం తింటుంటారు. అయితే ఇలా చేయడం మంచిది కాదు. ఇది గ్యాస్, అజీర్తిని కలగజేస్తుంది. దీంతో కడుపు ఉబ్బరం కూడా వస్తుంది. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. అలాగే వీలైనంత త్వరగా భోజనం చేయాలి. ఇలా పలు సూచనలు పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకోవడం మానేస్తే కడుపు ఉబ్బరం సమస్య నుంచి బయట పడవచ్చు. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుంటే కడుపు ఉబ్బరం నుంచి బయట పడవచ్చు. దీంతో గ్యాస్ సమస్య కూడా తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# ‘గ్రోక్’ చేయని కేసీఆర్ విశ్లేషణ




బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ ‘గ్రోక్’ ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి ‘గ్రోక్’ ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, ‘గ్రోక్’ గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం.బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి.ప్రస్తుతానికి వస్తే, ‘గ్రోక్’ సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. ‘గ్రోక్’ పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు ‘గ్రోక్’ సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది.కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. ‘గ్రోక్’ తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. ‘శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి’.పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి ‘గ్రోక్’ అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి ‘గ్రోక్’ చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము.నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ.కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది.పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు.మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది.ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదలుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.

8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు ‘గ్రోక్’ కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది. 12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే.

అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురిం చి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# పంట గొంతులో తడారుతున్నది



తెలంగాణ రైతు గోస పడుతున్నాడు. ఎండిన పంటలను చూసి కన్నీరు పెడ్తున్నాడు. ఒకటి కాదు, రెండు కాదు, లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పొట్ట మీదికొచ్చిన పంటకు నీళ్లందక ఎండిపోవటంతో మేకలు, గొర్లు, బర్లు, జీవాలు మేస్తున్నాయి. దేశాని ధాన్యాగారంగా నిలిచిన తెలంగాణ పంటలెండి తల్లడిల్లిపోతున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వరి పంటలో ముందుంటే ఇందులో సూర్యాపేట జిల్లా అగ్రస్థానంలో ఉన్నది. రెండో పంటకు నీళ్లిస్తామంటేనే వరి వేశారు. కానీ, చివరి రెండు తడులకు నీళ్లివ్వమని రైతులు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని క్షేత్రస్థాయిలోకి వెళ్లిన అధ్యయన బృందానికి కండ్లకు కట్టినట్టు కనిపించింది. రైతుల గోస చూసి తట్టుకోలేక మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కన్నీరు మున్నీరైన తీరును క్షేత్రస్థాయిలో ఎండిన భూములు దృశ్యరూపకంగా ధృవపరుస్తున్నాయి.చివ్వెంల మండలం మొగ్గాయి గూడెం గ్రామానికి చెందిన రైతు కొనకంచి వీరభద్రయ్య పదెకరాలు వరి పంట వేస్తే ఎండిపోయింది. ఎకరానికి 30 వేల చొప్పున పెట్టిన పెట్టుబడి పోయింది. నీళ్లు లేకపోవటంతో 35 వేలు పెట్టి రెండు బోర్లు వేస్తే నీళ్లు పడలేదు. మరో రైతు మద్రు వినయ్ ఏడెకరాలు మద్రు గోపాలరావు దగ్గర కౌలుకు తీసుకున్నాడు. రణబోతు వీరారెడ్డి అనే రైతు నారాయణరెడ్డి, సురేష్ రెడ్డిల దగ్గర భూమి కౌలుకు తీసుకొని పంటలేస్తే అందరి పొలాలు పొట్టదశకు వచ్చాక నీళ్లందక ఎండిపోయాయి. 300 ఫీట్లు లోతుకు పోయినా ఒక్క బోరులో కూడా చుక్క నీళ్లు పడలేదు. పచ్చగా పొట్ట మీది పంటతో నిండుగా కనిపించాల్సిన పొలాలు, వరి కంకుల మొదళ్లు వంగిపోయి వాలిపోయి నేలకూలాయి. గతేడాది ఏసంగి కళకళలాడిన పంటలు ఈ ఏడాది నీళ్లులేక వరి కంకులు ప్రాణాలొదిలినట్టు కనిపిస్తున్నాయి. వారబందీ పద్ధతుల్లో నీళ్లిస్తామని నీటి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని రైతులు అధ్యయన కమిటీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్, వీరయ్య, ఐవీ రమణారావు, ఉపేంద్రలకు చెప్పారు. ‘వ్యవసాయాధికారులు, ఎంఆర్ఓలు, ఆర్‌డిఓలు ఎవరూ మా పంట నష్టాన్ని చూడటానికి రాలేదు, ఏ నాయకుడు రాలేదని గ్రామ రైతులు చెప్తున్నారు. ఎంత మొత్తుకున్నా మా గోస ఎవరూ వినలేదు. ఒక్క రెండు తడులు వస్తే బయట పడేవాళ్లమంటున్నారు. అప్పులు తెచ్చి మెడలోని బంగారం తాకట్టు పెట్టి బోర్లు వేస్తే ఒక్క చుక్క రాకపాయే’ అని రైతులు బావురుమంటున్నారు. మొత్తం మొగ్గాయి గూడెంలో 50 మంది రైతులున్నారు. అందరూ దెబ్బతిన్నారు. ఆ ఊర్లో ఎండని పొలం లేదు. ఏడ్వని ఇల్లు లేదు.పెన్‌పహాడ్ మండలం రేక్యాతండ గ్రామానికి వెళ్తే ఎటుచూసిన ఎండిన పొలాలు కనిపిస్తున్నాయి. రేక్యాతండ గిరిజన గ్రామంలో 30 మంది రైతులుంటే 250 ఎకరాల భూమి ఉన్నది. 200 ఎకరాలు ఎండిపోయాయి. గత సంవత్సరం పరిస్థితి చూస్తే నీళ్లు ఎక్కువై కోత మిషన్లు తిరగటం కష్టమైందని రైతులు చెప్తున్నారు. పంటలు ఎండి మరోదారి లేక 50 కుటుంబాలు ఊరి నుంచి వలసపోయి ఇతర ప్రాంతాలలో దినకూలీలుగా పనిచేస్తున్నారు. నార్కట్‌పల్లిలో సీసీ రోడ్డు పనుల్లో, చౌటుప్పల్, చిట్యాలలో దిన కూలీలుగా వలసపోయారని ఊర్లో మిగిలిన ఆ కుటుంబీకులు చెప్తున్నారు. 250 ఎకరాలు భూమికి 200 బోర్లు వేసినా అవన్నీ ఫెయిలయ్యాయి. ఒక్కొక్క బోరుకు రూ.35 వేలు ఖర్చు చేశారు. ఆ ఒక్క గ్రామంలోనే రూ.2 లక్షలు బోర్లకు వెచ్చించారు. రెండెకరాలు, మూడెకరాలు పంటలు వేసిన భూక్యా చినదూబ్లా, భూక్యా శంకరు, భూక్యా కైకా, ఆంగోతు శ్రీరాములు దీనస్థితికి నెట్టబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొస్తే బిడ్డకు వరకట్నం ఇద్దామనుకున్నానని భూక్యా కైకా విలపిస్తున్నది. తమ ఊరికి కలెక్టర్ తేజశ్రీ నం దలాల్ పవార్ వచ్చి చూశాక ఒక తడికి మాత్రం నీళ్లు వచ్చాయని ఆ తర్వాత నీళ్లు రాలేదని చెప్తున్నారు. ‘గత ఐదేండ్ల నుంచి మాకు నీళ్ల బాధలేదు. ఇప్పుడు నీళ్లు లేక గోస పడుతున్నాం. నీళ్లు లేక మా ఊరు వలసపోయే స్థితి వచ్చింద’ని చెప్తున్నారు. రైతుబంధు ఇవ్వటమే కాదు, కేసీఆర్ మాకు నీళ్లు కూడా ఇచ్చారంటున్నారు. మాకు ఇప్పుడు నీళ్లు కావాలని కన్నీళ్లతో మొర పెట్టుకుంటున్నారు.ఇది రేఖామాత్రంగా రెండు గ్రామాల్లో పంట పొలాల్లో క్షేత్రస్థాయిల్లో అధ్యయన కమిటీ దృష్టికివచ్చిన విషయాలు మాత్రమే కానీ, ఏ ఊరుకు ఫోన్ చేసి తెలిసినవారితో మాట్లాడినా పరిస్థితి మరింత దారుణంగా మారిందని చెప్తున్నారు. కోదాడ నియోజక వర్గంలోని మోతె మండలంలో సుమారు 40 వేల ఎకరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న సమాచారం ఉంది.నడిగూడెం మండలంలో కూడా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. నీటి నిర్వహణలో వైఫల్యమే నీళ్లందక నోటికాడికొచ్చిన పంట ప్రాణాలు తీసినట్లయ్యింది. ఇది రాజకీయ అంశం కాదు. ఇది రైతుల సామూహిక గోస. గుక్కపెట్టి ఏడుస్తున్న రైతుల కన్నీటి గాథ. తెలంగాణ పల్లె మళ్లీ కన్నీరు పెడుతున్న యదార్థ కథ. పంటల మరణమంటే అది రై తుల జీవన్మరణమే. గ్రామం తిరిగి విధ్వంసం వైపు వెళ్లటమే. రాజకీయ భేషజాలను వీడి రైతు కంటిపాపగా ప్రభుత్వం నిలవాలి. పాలకుడు ప్రజలను బిడ్డలుగా భావించి వాళ్లను బతికించాలి. గుండె ధై ర్యాన్నివ్వాలి. వారికి అండగా ఉండాలి. అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన పంటల నష్టాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి సహా మొ త్తం ప్రభుత్వం కదిలి ఆ పంట క్షేత్రాలను చూడాలని రైతులు కోరుతున్నారు. తమకు నష్టపరిహారం చెల్లించమంటున్నారు. ఈ పని తక్షణం చేయకపోతే రైతులకు తీరని నష్టం చేసినవాళ్లవుతారు. అన్నం పెట్టే రైతును అత్యవసరంగా ఆదుకోవటం కంటే ముఖ్యమైన పని మరొకటుండదు. కాబట్టి, రైతులకు అండగా నిలుస్తామని నిరూపించుకోండి.

# మరోసారి అటకెక్కిన బీసీ కోటా!

ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెనమెట్ల కులస్వామ్యంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నప్పటికీ బీసీ కులాలు పాలకుల చేతుల్లో నయవంచనకు గురవుతూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనంగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కోటాను 42 శాతం వర్గీకరణతో అమలుచేస్తామని చెప్పింది. అందులో భాగంగా రెండు బీసీ బిల్లులను ప్రతిపక్షాల సంపూర్ణ మద్దతుతో ఏకగ్రీవంగా శాసనసభ, శాసనమండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించి మరోసారి బీసీ రిజర్వేషన్లను పద్ధతి ప్రకారం అటకెక్కించింది.బీసీ సంఘాలను, మేధావులను మొత్తం బీసీ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే ఇది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి. రాజ్యాంగంలో వెనుకబడిన కులాలను కాస్త వెనుకబడిన తరగతులుగా, వెనుకబడిన పౌరులుగా చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచే యలేమనేది కాంగ్రెస్ పెద్దలకు తెలియని అంశం కాదు.కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల కంటే ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచి వర్గీకరణ ద్వారా అమలుచేస్తామని బీసీ ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించినట్టయితే, సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 2010లో కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేకమైన మూడు నిబంధనలను పెట్టింది. వాటిలో మొదటిది, వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటుకు సంబంధించి ప్రత్యేక బీసీ కమిషన్ ద్వారా ఆమోదయోగ్యమైన లెక్కలు తీయాలి.రెండవది, ఆ లెక్కల ద్వారా బీసీ కోటాను నిర్ధారించాలి. మూడవది, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లతో కలిపి 50 శాతం నిలువు రిజర్వేషన్లు దాటకూడదని తెలిపింది. ఇదే తీర్పులో అసలు సామాజికంగా వెనుకబడిన తరగతుల జాబితా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన పౌరుల జాబితా వేరుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టింది. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4), 15 (5), 16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. అదే స్థానిక సంస్థల్లో ఆర్టికల్ 243 ప్రకారం బీసీ కులాలను వెనుకబడిన పౌరులుగా గుర్తించారు. భారత రాజ్యాంగంలో బీసీ కులాలను గుర్తించేవిధంగా అధికరణలు లేకపోవడం నేడు బీసీ కులాల పాలిట శాపంగా మారింది. ఈ సమస్యలన్నీ పాలకులకు తెలియనివి కావు. సుప్రీంకోర్టు 2021లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు తీర్పులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే ట్రిపుల్ టెస్ట్ ద్వారానే అమలు చేయాలని, లేనట్లయితే బీసీ రిజర్వేషన్లు లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.2022లో సుప్రీం కోర్టు సురేశ్ మహాజన వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు తీర్పులో మధ్యప్రదేశ్ స్థానిక సం స్థల ఎన్నికలకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు చేయాలని, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని, బీసీ గణాంకా లు లేకపోతే బీసీ రిజర్వేషన్లు అమలుచేయవలసిన అవసరం లేదని, ప్రతి ఐదేండ్లకు రాజ్యాంగ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను 2022లో సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంటే 2022 నుంచి దేశంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలంటే బీసీ గణాంకాలు తప్పనిసరి, అదే విధంగా మొత్తం నిలువు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ కోటాతో కలిపి 50 శాతానికి మించి అమలుచేసే అవకాశం లేదు. అందులోభాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కులగణన చేసి బీసీ జనాభాను 56 శాతంగా తేల్చింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చెయ్యడం కోసం, సుప్రీంకోర్టు 1992లో 9 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ తీర్పులో ప్రధానంగా నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధన విధిస్తూనే, ఒకవేళ బీసీ గణాంకాలు ఆమోదయోగ్యంగా ఉండి ప్రత్యేక పరిస్థితులు, బీసీల ప్రాతినిధ్యం లేనట్టయితే 50 శాతానికి మించి కూడా రిజర్వేషన్లు అమలు చేసుకోవచ్చని అదే తీర్పులో తెలిపింది. ఇదిలా ఉంటే గత బీఆర్ఎస్ 2022లో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వల్ల నిలువు రిజర్వేషన్లు విద్య, ఉదోగాల్లో 54 శాతానికి చేరుకున్నది. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా తో కలిపి 64 శాతానికి చేరుకున్న విషయం అందరికీ విదితమే.భారత రాజ్యాంగ సమాఖ్య సిద్ధాంతం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్ధారించి అమలుచేసుకోవాలి. అంతేగానీ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బీసీ బిల్లులను అమలుచేసి బీసీ కులాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా వెంటనే అమలుచెయ్యాలి. ఒకవేళ హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎవరైనా కేసులు వేసినట్టయితే, ఆ కేసులను బీసీ కులాల విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యాల లెక్కలను కోర్టుల ముందు ఉంచి నెగ్గే ప్రయత్నం చేయాలి. లేనట్టయితే, సమాజం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితులు లేవు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకొని భారత రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో విద్య, ఉద్యోగ ఇతర అంశాలకు సంబంధించిన అధికరణల్లో బీసీ తరగతులను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లో కుడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి లేదా బీసీ కులాలు ఓట్ల విప్లవం, రాజకీయ ప్రక్రియ ద్వారా ద్రవిడ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారంలోకి రావాలి. లేనట్టయితే దేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రశ్నార్థకమే.

### రూ.6999లకే మోటో

## జీ 05 స్మార్ట్ ఫోన్ ఇవీ స్పెషికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసఎసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 -మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ చేయడానికి 8- మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీ౦ (720ఐ1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్ ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. మోటో జీ05 ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. డ్యుయల్ 4జీ ఎల్‌టీఈ, బ్లూటూత్ 5.0, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, ఏ-జీపీఎస్,గ్లోనాస్ గెలీలియో, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్స్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ ఉంటుంది. సెక్యూరిటీకోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

## నష్టాలకు బ్రేక్.. స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఎంహెచ్‌పీవీ వైరస్ నేపథ్యంలో నిన్న భారీ నష్టపోయిన సూచీలు మంగళవారం కోలుకున్నాయి. వైరస్‌తో ఎలాంటి ఆందోళనలు పడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచించిన వేళ.. మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 78,019.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే 422 పాయింట్లకుపైగా పెరిగింది. ఆ తర్వాత చివరి వరకు మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 77,925.09 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 78,452.74 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 234.12 పాయింట్ల లాభంతో 78,199.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.85 పెరిగి.. 23,707.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,527 షేర్లు పెరగ్గా.. మరో 1,286 షేర్లు తగ్గుముఖం పట్టాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఐషర్ మోటార్స్, హీరో మోటోకార్ప్, ట్రెంట్ నష్టపోయాయి. సెక్టార్లలో ఐటి మినహా, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, ఎనర్జీ, బ్యాంక్, మెటల్, ఫార్మా సూచీలు 0.5 నుంచి ఒకశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, బీఎస్‌ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం వరకు పెరిగాయి..

## 80 వేల దిగువకు పుత్తడి



బంగారం ధరలు శాంతించాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర 80 వేల దిగువకు పడిపోయింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర సోమవారం ఒకేరోజు రూ.700 తగ్గి రూ.79 వేలకు తగ్గినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కానీ, వెండి మాత్రం రూ.300 పెరిగి రూ.90,700గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా పెరిగి 2,659.60 డాలర్లకు చేరుకోగా, వెండి 30 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

## ఆర్బీఐ చేతికి 8 టన్నుల గోల్డ్



వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. గతేడాది నవంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు 53 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేశాయి. దీంట్లో రిజర్వుబ్యాంక్ 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి.

# ఇక వెండి ఆభరణాలపై కూడా హాల్‌మార్కింగ్!

### ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం



వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కస్ట్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారు. వెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు.

# మారుతి కార్లపై 2 లక్షల రాయితీ



### ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారాలపై ఈ డిస్కౌంట్లు

కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. ఒకవైపు ధరలు పెంచుతూనే మరోవైపు ఎంపిక చేసిన మాడళ్లపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. నూతన సంవత్సరంలో నెక్సా షోరూంలో పలు మాడళ్లను కొనుగోలు చేసిన వారికి రూ.2.5 లక్షల వరకు రాయితీ పొందవచ్చునని సూచించింది. ప్రీమియం వాహనాలను విక్రయించడానికి ఈ ప్రత్యేక షోరూంలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటిలో ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారా మాడళ్లు ఉన్నాయి. వీటి వివరాలు..

**ఎక్స్‌ఎల్6పై రూ.50 వేల రాయితీ**

ప్రీమియం మల్టీపర్పస్ వాహనమైన ఎక్స్‌ఎల్6ని రూ.50 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంట్లో స్క్రాపింగ్ బోనస్ కింద రూ.25 వేలు, ఎక్సేంజ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది. ఈ ఆఫర్లు పెట్రోల్, సీఎన్‌జీ మాడళ్లకు మాత్రమే వర్తించనున్నదని, డీజిల్ వాహనానికి వర్తించని స్పష్టంచేసింది.

**బాలెనోపై 90 వేల డిస్కౌంట్**

బాలెనో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి సంస్థ ఏకంగా ఈ వాహనంపై రూ.90 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.40 వేలు, ఇతర రాయితీల కింద మరో రూ.20 వేలు అందిస్తున్నది. అలాగే ఎక్సేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది.

**ఇగ్నిస్‌పై 90 వేలు..**

ఇగ్నిస్ మాడల్‌పై రూ.75 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.45 వేలు, ఎక్సేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.30 వేలు, కార్పొరేట్ రాయితీ కింద మరో రూ.2,100 రాయితీ ఇస్తున్నది.

**గ్రాండ్ విటారాపై 1.18 లక్షలు**

గ్రాండ్ విటారాపై రూ.1.18 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది సంస్థ. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.65 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.50 వేలు, కార్పొరేట్ బోనస్ కింద మరో రూ.3,100 ఇస్తున్నది.

**జిమ్నీపై రూ.1.9 లక్షలు**

జిమ్నీ మాడల్‌పై రూ.1.9 లక్షల వరకు తగ్గింపు ధరతో మారుతి విక్రయిస్తున్నది.

**ఇన్విక్టోపై రూ.2.15 లక్షలు రాయితీ**

మారుతి మాడళ్లలో అత్యధికంగా ఇన్విక్టో మాడల్‌పై రూ. 2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నది. దీంట్లో ఎక్సేంజ్ బోనస్ కింద లక్ష రూపాయలు డిస్కౌంట్ కల్పించిన సంస్థ..స్క్రాపింగ్ బోనస్ కింద మరో లక్ష రూపాయలు రాయితీ కల్పిస్తున్నది.

# మార్కెట్లను ముంచిన వైరస్

### భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 1,258, నిఫ్టీ 388 పాయింట్ల పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు నమోదుకావడంతో సూచీలు అమ్మకాలు ఒత్తిడికి గురయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కార్పొరేట్లు నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటంతోపాటు ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలకు తోడు, విదేశీ మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. వరుసగా రెండోరోజు 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 78 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఇంట్రాడేలో 1,441 పాయింట్లు నష్టపోయి 77,781 పాయింట్ల వద్దకు చేరుకున్న సూచీ చివరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించింది. మార్కెట్ ముగిసే సమయానికి 1,258.12 పాయింట్లు లేదా 1.59 శాతం నష్టపోయి 77,964.99 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ కూడా 24 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు 388.70 పాయింట్లు లేదా 1.62 శాతం నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది.

**తొలిరోజే స్టాండర్డ్ గ్లాస్ జోరు**

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీవో తొలిరోజే మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రారంభించిన నిమిషాల్లోనే కంపెనీ షేర్లు అమ్ముడైపోగా, తొలిరోజు 13.32 రెట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలయ్యాయి. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో 2,08,29,567 షేర్లను అమ్మకానికి పెట్టగా, వీటికి 27,75,00,862 షేర్ల బిడ్డింగ్ దాఖల్యయాయి.

టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, అదానీపోర్ట్స్‌లు మూడు శాతానికి పైగా నష్టపోయాయి.

వీటితోపాటు జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటీసీ, రిలయన్స్, మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లె, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, టాటామోటర్స్, మారుతి, ఎల్‌అండ్‌టీ, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టీసీఎస్, ఐసీఐసీఐ, ఇన్ఫోసిస్‌లు నష్టపోయాయి.

కేవలం టైటాన్, హెచ్‌సీఎల్‌టెక్నాలజీ షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి.

3,474 సూచీలు నష్టపోగా, 656 సూచీలు లాభాల్లో ముగిశాయి. కేవలం 114 షేర్లు యథాతథంగా ట్రేడయ్యాయి.

బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 3.17 శాతం, మిడ్‌క్యాప్ 2.44 శాతం నష్టపోయాయి.

రంగాలవారీగా చూస్తే యుటిలిటీ అత్యధికంగా 4.16 శాతం నష్టపోగా, పవర్ 3.73 శాతం, సర్వీసెస్ 3.45 శాతం, మెటల్ 3.15 శాతం, ఆయిల్‌అండ్‌గ్యాస్ 3.15 శాతం, ఎనర్జీ 3.03 శాతం, ఇండస్ట్రీయల్స్ 2.97 శాతం, కమోడిటీస్ 2.74 శాతం చొప్పున పతనం చెందాయి.

ఎఫ్ఐఐలు రూ.2,575 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

పతనానికి కారణాలు ఇవే..

హ్యుమన్ మెటానియా వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడం

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాల కొనసాగుతుండటం.

ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలు



మూడో త్రైమాసికంలో కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు


**11 లక్షల కోట్ల సంపద ఆవిరి**

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గత కొన్ని రోజులుగా లాభాలతో కళకళలాడిన మదుపరుల్లో ఉత్సాహం వైరస్ దెబ్బకు ఆవిరైపోయింది. దీంతో అమ్మకాల బటన్ నొక్కడంతో సోమవారం ఒకేరోజు 10 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. సూచీల భారీనష్టంతో బీఎస్‌ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.10,98,723.54 కోట్లు కరిగిపోయి రూ.4,38,79,406.58 కోట్లు(5.11 ట్రిలియన్ డాలర్లు) పడిపోయింది.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

### రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ

సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టెన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్(చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్.. బాధగా ఉందన్న సమంత!





కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వివాదం నేపథ్యంలో కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(%ఎజఖ%)లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనలకు దిగడం..వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీ చార్జి చేయడంతో ఈ వివాదం ఇంకాస్త పెద్దదైంది. యూనివర్సిటీకి చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసేందుకు ప్రయత్నిస్తోందని విద్యార్థులు చెబుతుండగా, ఆ భూములు ప్రభుత్వానివని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఇదంతా పక్కకి పెడితే ప్రకృతి ప్రేమికులు మాత్రం 400 ఎకరాల్లో ఉన్న చెట్లను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డికి రిక్వెస్ట్ చేస్తూ వీడియోలు పెడుతున్నారు.సినీ ప్రముఖులు సైతం ఈ వివాదంపై స్పందిస్తున్నారు. ఇప్పటికే సినీ నటి రేణు దేశాయ్, ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, యాంకర్ రష్మి తదితరులు ఈ వివాదంపై స్పందిస్తూ.. చెట్లను, జంతువులను కాపాడుకోవాలని కోరారు. ఇక తాజాగా ప్రముఖ హీరోయిన్ సమంత, యాంకర్, నటి అనసూయ సైతం ఈ వివాదంపై స్పందించారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల కథనంపై ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలంగాణ టుడేలో వచ్చిన ఆర్టికల్‌ని పోస్ట్ చేసిన సమంత..బుల‌డోజ‌ర్స్ తో 400ఎకరాల్లో చెట్లను నరకటం చాలా బాధగా ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగిపోతున్నాయని.. అడవుల్ని నరుక్కుంటూ పోతే.. ఇప్పటికే ఉన్న దానికంటే.. 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేసింది. అటవీ జంతువులు, పక్షులను కాపాడండి అని నినాదం ఇచ్చింది.ఇక సోషల్ మీడియా సంచలనం అనసూయ సైతం ఈ వివాదంపై ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ పెట్టింది. హెచ్‌సీయూ క్యాంపస్‌లోని రాత్రి పూట వీడియోలు, జింకలు, ఇతర మూగజీవాలు సేద తీరుతున్న వీడియోలను ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ..ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది.

# ఇలా దొరికిపోయిందేంటి ?





ప్రముఖ యూట్యూబర్, ఆర్జే మహ్‌వశ్ పేరు ఇటీవల ఎక్కువగా వినిపిస్తోంది. దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ తర్వాత అందరి దృష్టి ఆమెపైనే పడింది. అంతవరకు ముక్కు మొహం తెలియని ఆమె గురించి నెటిజన్స్ తెగ వెతికారు. ఇంతకీ ఆమె ఎవరంటూ ఆరా తీశారు. దీనికంతటికీ కారణం ఆ టీమిండియా క్రికెటరే. అతనితో కలిసి మ్యాచ్‌లో కనిపించడంతో ఒక్కసారిగా ఫేమ్‌లోకి వచ్చేసింది. టీమిండియా స్పిన్నర్ చాహల్‌తో కలిసి ఛాంపియన్ ట్రోఫీలో సందడి చేసింది. ఇక అప్పటి నుంచి వరుసగా ఏదో ఒక సందర్భంలో టాక్ వినిపిస్తూనే ఉంది. అంతేకాకుండా వీరిద్దరిపై డేటింగ్ రూమర్స్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా మరోసారి ఆర్జే మహ్‌వశ్ వార్తల్లో నిలిచింది. అయితే ఈ సారి చాహల్‌తో కలిసి మాత్రం కనిపించలేదు. అతని ఆడుతున్న ఐపీఎల్ మ్యాచ్ కోసం లక్నోలో వాలిపోయింది ముద్దుగుమ్మ. నగరంలో ప్రముఖ హొటల్‌లో ఆర్జే మహ్‌వశ్ ఈత కొడుతున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోను తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది.అయితే చాహల్‌తో డేటింగ్ రూమర్స్ వస్తున్న వేళ.. ఐపీఎల్ మ్యాచ్ కోసం ఆర్జే మహ్‌వశ్ రావడంతో మరోసారి వీరిద్దరిపై రిలేషన్‌పై టాక్ నడుస్తోంది. నిజంగానే ఈ జంట డేటింగ్‌లో ఉన్నారా? అనే చర్చ మొదలైంది. కాగా.. చాహల్ ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ లీగ్ ?ఆడుతున్నారు. ఇటీవలే తన భార్య ధనశ్రీ వర్మతో విడాకులు కూడా తీసుకున్నారు. మార్చి 20, 2025న ముంబైలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టులో విడాకులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే.లక్నోలో ఆర్జే మహ్‌వశ్ కనిపించడంతో చాహల్‌తో డేటింగ్ నిజమేనంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. పంజాబ్, లక్నో మ్యాచ్ జరుగుతున్న సందర్భంలో ఆమె కనిపించడంతో రూమర్స్‌కు మరింత బలం చేకూరుతోంది. మీ రిలేషన్‌షిప్‌ను ఇంకెన్నాళ్లు సీక్రెట్‌గా ఉంచతారని నెటిజన్స్ పోస్టులు పెడుతున్నారు.

**ఎవరీ ఆర్‌జే మహ్‌వశ్?**

ఆర్జే మహ్‌వశ్ రేడియో మిర్చిలో రేడియో జాకీ(ఆర్‌జే)గా పని చేస్తోంది. సోషల్ మీడియాలో ప్రాంక్ వీడియోలు చేస్తూ పాపులర్ అయింది. చాహల్‌తో డేటింగ్ కథనాలు రావడంతో జనవరిలో 1.5 మిలియన్లు ఉండే ఫాలోవర్ల ఒక్కసారిగా అమాంతం పెరిగింది. అంతేకాకుండా నవాజుద్దీన్ సిద్దిఖీ, రెజీనా ప్రధాన పాత్రల్లో నటించిన 'సెక్షన్ 108' సినిమాకు నిర్మాతగా వ్యవహరించింది. వీటితో పాటు హీరోయిన్‌గా ఓ వెబ్ సిరీస్ చేస్తోంది.

# సింగీతం చెప్పిన ఆదిత్య 369 ముచ్చట్లు



బాలకృష్ణ హీరోగా సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన 'ఆదిత్య 369' మూవీ ఏప్రిల్ 4న రీరిలీజ్ అవుతోంది. ఆ సందర్భంగా సింగీతం చెప్పిన విశేషాలు.

నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'ఆదిత్య 369' ఆయన కెరీర్ లోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సినిమా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ 34 సంవత్సరాల క్రితం దీనిని నిర్మించారు. ఇప్పుడీ సినిమా ఏప్రిల్ 4న 4కె డిజిటలైజేషన్ తో, 5.1 సౌండ్ మిక్స్ తో జనం ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు అప్పటి మేకింగ్ ముచ్చట్లను గుర్తు చేసుకుని తెలిపారు. ఆయన వయస్సు ఇప్పుడు 93 సంవత్సరాలు.

అప్పటి మేకింగ్ ఎక్స్ పీరియన్స్ గురించి చెబుతూ, "చాలామంది 'బ్యాక్ టు ద ఫ్యూచర్ ' ఇన్స్పిరేషన్ తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్ ' చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అందులో ఉంటాయి. నేను డైరెక్టర్ అయిన తర్వాత ఇది ఒక సబ్జెక్టుగా తీస్తే బాగుంటుందన్న ఆలోచనతో దానికి సంబంధించిన లైన్ ఆర్డర్ మొత్తం రఫ్ గా పెట్టుకున్నాను. ఆ తర్వాత ఇది ఎలా చేద్దాం? ఎవరితో చేద్దాం? అని ఆలోచిస్తున్నప్పుడు.. బెంగళూరు ఫ్లయిట్ లో ఎస్పీ బాలసుబ్రమణ్యంతో నేను ట్రావెల్ చేయడం జరిగింది. ఆ సమయంలో ఇద్దరం అదీ ఇదీ మాట్లాడుకుంటుండగా.. నా దగ్గర ఒక సబ్జెక్టు ఉందని నేను చెప్పడం మొదలుపెట్టాను. ఆయన ఫుల్ ఎక్సైట్ అయ్యారు. 'కాన్సెప్ట్ చాలా బాగుంది.. మనం ఇది తప్పకుండా చేయాలి' అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి తెలుసో తెలియదో.. ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు ఇద్దరు ముగ్గురు పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లకు స్టోరీ గురించి చెప్పారు. కానీ వారికి సైన్స్ ఫిక్షన్ అనే కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఒక ఫాంటసీ సినిమా అనుకున్నారు. కానీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మాత్రం కథను బాగా నమ్మారు. కృష్ణ ప్రసాద్ గారికి చెప్పారు. ఆయనకు కూడా సైన్స్ ఫిక్షన్ అనేటువంటి జోనర్ గురించి తెలియదు. కానీ ఆయన గొప్పతనం ఏంటంటే.. పెద్ద పెద్ద నిర్మాతలే ఇదేమిటని సందేహిస్తున్న సమయంలో ఇందులో ఏదో ఉంది అనేటువంటి ఫీలింగ్ ఆయనకు వచ్చింది. ఇది మామూలు ఫాంటసీ కాదు.. మామూలు చరిత్ర కాదు.. ఇది ఇంకేదో ఉంది.. అని చెప్పి ఒక గుడ్డి నమ్మకంతో కృష్ణ ప్రసాద్ దూకేశారు. స్విమ్మింగ్ గురించి తెలుసుకుని నీళ్లలోకి దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్ గారిదే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు" అని అన్నారు.

మూవీ కాస్టింగ్ గురించి వివరిస్తూ, "బాలకృష్ణ గారిని ముందు అనుకున్నాం. ఆ తర్వాత కృష్ణ ప్రసాద్ గారే ఆర్టిస్ట్‌ల సెలక్షన్ బాధ్యతను తీసుకున్నారు. హీరోయిన్ గా విజయశాంతి ఉంటే బాగుంటుందని కృష్ణ ప్రసాద్ గారు, బాలకృష్ణ గారు భావించారు. ఆమె కూడా చాలా ఎక్సైట్ అయింది. కానీ ఆమె కాల్షీట్లు సెట్ అవ్వలేదు. ఈ పర్టిక్యులర్ సబ్జెక్టుకు ఆర్టిస్ట్‌ల టైం అనేది మోర్ ఇంపార్టెంట్. కావాల్సినప్పుడు ఆర్టిస్టులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. మోహిని అనే అమ్మాయి ఎలా వచ్చిందంటే.. మైఖేల్ మదన కామ రాజన్ సినిమాకు వర్క్ చేస్తున్న సమయంలో ఒక రోజు దర్శక రచయిత పంజు అరుణాచలం గారితో మాట్లాడుతున్నాను. ఆయనకు హార్స్ రేసులపై మక్కువ ఎక్కువ. ఎప్పుడూ హార్స్ రేసులకు సంబంధించి పుస్తకాలు పట్టుకుని ఉండేవారు. మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగా.. ఆయన చెప్పారు. తమ హార్స్ క్లబ్ లో సెక్రటరీ కూతురు ఉంది.. చూడచక్కగా ఉంటుందంటూ మోహినిని పరిచయం చేశారు. అప్పటికే తమిళంలో ఆమె రెండు సినిమాలు చేసి ఉంది. దాంతో ఆమెను ఆడిషన్ చేశాము. యాక్టింగ్, డ్యాన్స్ చక్కగా చేస్తుంది.. పైగా అడిగినన్ని కాల్షీట్స్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. కెమెరామన్ పీసీ శ్రీరామ్ కూడా మోహినిని రికమండ్ చేశారు. అలాగే టినూ ఆనంద్ గారితో నాకు ముందు నుంచి పరిచయం ఉంది. ప్రొఫెసర్ పాత్రకు బాగా నప్పుతారని ఆయన్ను తీసుకున్నాము. ఇక రెగ్యులర్ సినిమాల్లో మాదిరి భయపెట్టే విలన్ కాకుండా పిల్లలను కూడా ఎంటర్టైనింగ్‌గా అనిపించే విలన్ కావాలని అమ్రీష్ పురిని ఎంచుకున్నాము. ఆయన క్యారెక్టర్ కూడా కొంచెం ఫన్నీగా డిజైన్ చేశాము" అన్నారు.

పాస్ట్ లోకి వెళ్లాలనుకున్నప్పుడు అక్బర్, బీర్బల్ నాటి కాలం గురించి ఆలోచించామని, కానీ దాని కంటే శ్రీ కృష్ణదేవరాయలు కాలానికి వెళితే బాగుంటుందనే నిర్ణయానికి వచ్చామన్నారు సింగీతం శ్రీనివాసరావు. "ఇందులో శ్రీకృష్ణదేవరాయలు పాత్రకు బాలకృష్ణ తప్ప మరొకరు నా మనసులో తట్టలేదు. ఎందుకంటే గతంలో రామారావుగారు చేసిన పాత్ర అది. సో... ఆయన్నే ఈ పాత్ర పోషించమని చెప్పాము. ఆయనా అంగీకరించారు. నిజానికి శ్రీకృష్ణదేవరాయలుగా ఇవాల్టికీ వేరొకరు నా మదిలో తట్టరు. ఇక ఈ సినిమాకు ముగ్గురు ఛాయాగ్రహకులు పనిచేయడం కూడా దైవ నిర్ణయమే" అని అన్నారు. మొదట పీసీ శ్రీరామ్ కొన్ని రోజులు వర్క్ చేసిన తర్వాత ఆయన జబ్బు పడటంతో వి.ఎస్.ఆర్. స్వామి గారు వర్క్ చేశారని, ఆ తర్వాత కబీర్ లాల్ తో మూవీ పూర్తి చేశామని చెప్పారు. 'ఆదిత్య 369' సీక్వెల్ స్టోరీని బాలకృష్ణ తాను చెప్పానని, స్క్రిప్ట్ సైతం రెడీ చేశామని సింగీతం తెలిపారు. ఈ సీక్వెల్ మూవీతోనే బాలకృష్ణ తన కుమారుడు మోక్షజ్ఞను హీరోగా పరిచయం చేయాలనుకున్నారని, కానీ కుదరలేదని అన్నారు. అయితే బాలకృష్ణ ఎప్పటికైనా 'ఆదిత్య 369' సీక్వెల్ తీయడం ఖాయమని సింగీతం శ్రీనివాసరావు చెప్పారు.

# 'కన్నప్ప' టీమ్ కష్టాన్ని అర్థం చేసుకోండి




'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఆన్‌లైన్ వేదికగా ప్రచారమవుతున్న సమాచారాన్ని కొట్టిపడేసింది.

"మార్చి 31న 'కన్నప్ప' ప్రీమియర్ వేశారంటూ ఆన్‌లైన్ వేదికగా వస్తున్న వార్తల్లో నిజం లేదు. వీఎఫ్ఎక్స్ విభాగానికి సంబంధించి 15 నిమిషాల ఫుటేజ్ క్వాలిటీని సమీక్షించాం. 'కన్నప్ప' ఫస్ట్ కాపీని సిద్ధం చేసే పనులు నడుస్తున్నాయి. ఈ సినిమాకు వీఎఫ్ఎక్స్ పరిధి ఎక్కువ. అందుకే ప్రతి క్వాలిటీగా తీర్చిదిద్దుతుండటంతో మరింత సమయం అవసరమైంది. అభిమానులు, మీడియా అవాస్తవాలను వార్తలుగా రాయవద్దు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం. 'కన్నప్ప' టీమ్ కష్టాన్ని అర్థం చేసుకుంటూ సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు"

**–టీమ్ కన్నప్ప**

మోహన్‌బాబు, మంచు విష్ణు నడుచుకుంటూ వస్తున్న పలు వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో 'కన్నప్ప' ప్రివ్యూ వేశారంటూ పోస్టులు దర్శనమిచ్చాయి. దీనిపై చిత్ర బృందం వివరణ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయాలని భావించినా, వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా వాయిదా వేశారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని మంచు విష్ణు చెప్పారు.

# ఓటీటీలోకి తెలుగు పొలిటికల్ థ్రిల్లర్ మూవీ



అప్సరరాణి ప్రధాన పాత్రలో నటించిన తెలుగు మూవీ రాచరికం ఓటీటీ రిలీజ్ డేట్ కన్ఫామ్ అయ్యింది. ఈ పొలిటికల్ థ్రిల్లర్ మూవీ లయన్స్ గేట్ ప్లే ఓటీటీలో ఏప్రిల్ 11న విడుదలకానుంది. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్‌ను లయన్స్ గేట్ ప్లే అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. ఓ పోస్టర్‌ను అభిమానులతో పంచుకున్నది.

**వరుణ్ సందేశ్ విలన్...**

రాచరికం మూవీలో వరుణ్ సందేశ్ విలన్‌గా నటించాడు. అప్సరరాణికి జోడీగా విజయ్ శంకర్ కనిపించాడు. ఈ తెలుగు మూవీకి సురేష్ లంకలపల్లి దర్శకత్వం వహించాడు. ఈ ఏడాది జనవరి 31న ఈ మూవీ థియేటర్లలో రిలీజైంది. రెండు నెలల తర్వాత ఈ మూవీ ఓటీటీలోకి వస్తోంది.

**9.3 రేటింగ్...**

రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ప్రేమ, రివేంజ్, పొలిటికల్ అంశాలతో దర్శకుడు ఈ మూవీని తెరకెక్కించాడు. ఐఎమ్‌డీబీలో ఈ మూవీ 9.3 రేటింగ్‌ను సొంతం చేసుకున్నది. గతంలో ఎక్కువగా గ్లామర్ పాత్రలు చేసిన అప్సరరాణి ఇందులో మాత్రం ప్రేమికురాలిగా, పొలిటికల్ లీడర్‌గా ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించింది.

**రాచరికం స్టోరీ ఏంటంటే?**

రాచకొండ ప్రాంతానికి రాజారెడ్డి (శ్రీకాంత్ అయ్యంగార్) నాయకుడిగా ఉంటాడు. రాచకొండతో తనకు పోటీ లేకుండా ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుస్తూ వస్తుంటాడు. రాజారెడ్డి కొడుకు వివేక్ రెడ్డి (వరుణ్ సందేశ్)తో పాటు కూతురు భార్గవి రెడ్డి (అప్సరా రాణి) తండ్రి బాటలోనే రాజకీయాల్లోకి అడుగుపెడతారు. శివ (విజయ్ శంకర్) అనే యువకుడిని భార్గవి రెడ్డి ప్రేమిస్తుంది. ఈ ప్రేమ కారణంగా రాజారెడ్డి రాజకీయ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది?శివ, భార్గవి ప్రేమకు కులమతాలు ఎలా అడ్డుగోడలుగా నిలిచాయి?రాచకొండలో ఎన్నికలు జరగాలని శివ పట్టుపట్టడానికి కారణం ఏమిటి? రాజకీయాల్లో వివేక్ రెడ్డికి భార్గవి ప్రత్యర్థిగా ఎందుకు మారింది? వీరి కథలో భైరెడ్డి , క్రాంతి(ఈశ్వర్) పాత్రలు ఏమిటి? రాచకొండలో మార్పు కోసం భార్గవి ఎలాంటి నిర్ణయం తీసుకుంది అన్నదే రాచరికం మూవీ కథ.

**రామ్‌గోపాల్ వర్మ సినిమాల్లో...**

4 లెటర్స్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది అప్సర రాణి. రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన డీ కంపెనీ, డేంజరస్ సినిమాల్లో నటించింది. రవితేజ క్రాక్, గోపీచంద్ సీటీమార్‌తో పాటు హంట్ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేసింది. తలకోన అనే యాక్షన్ మూవీలో హీరోయిన్‌గా కనిపించింది.